



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం, సెప్టెంబరు 29, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 6 | వెల 4/-


# ఎమ్మెల్సీ కవితకు నిరసన సెగ

## రంగారెడ్డి కోర్టు లో అడ్డగించిన న్యాయవాదులు




హస్తినాపురం, వార్త మిర్రర్ : టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు నిరసన సెగ తగిలింది . బతుకమ్మ వేడుకల్లో పాల్గొనడానికి రంగారెడ్డి కోర్టుకు వెళ్లగా ఆమెను పలువురు న్యాయవాదులు అడ్డుకుని , గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు . ఎప్పుడూ తమ సమస్యలను పట్టించుకోలేదని .. ఇప్పుడెలా కోర్టు వద్దకు వస్తారని కవితను నిలదీశారు . దీంతో అక్కడ ఉద్రిక్తత చోటు చేసుకుంది . న్యాయవాదులను అదుపు చేసేందుకు పోలీసులు యత్నించడంతో తోపులాట జరిగింది . పలువురు న్యాయవాదులను పోలీసులు అదుపులోకి తీసుకుని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు . కోర్టు ప్రాంగణంలో ఎలాంటి ఆందోళనలకు అనుమతులు లేవని .. ఎవరైనా అతిక్రమిస్తే అరెస్ట్ చేస్తామని పోలీసులు హెచ్చరించారు .

**బతుకమ్మ ఆడిన కవిత**

రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాన బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా జరిగాయి . ఈ ఉత్సవాలకు శాసనమండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సాహాలను ప్రారంభించారు . భార్ అసోసియేషన్ సభ్యులు శాసనమండలి సభ్యురాలు కల్వకుంట్ల కవితను శాలువాతో ఘనంగా సత్కరించారు అనంతరం మాట్లాడుతూ ప్రపంచమంతా పూలతో దేవున్ని పూజిస్తే.పూలనే దైవంగా కొలిచే ఏకైక పండుగ . తెలంగా బతుకమ్మ పండుగ అని అన్నారు అనంతరం మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి పాడారు . ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గం ఇంఛార్జ్ ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ , బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్ , చైతన్యపురి డివిజన్ మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్ రెడ్డి , రంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయమూర్తులు , న్యాయవాదులు , న్యాయ సిబ్బంది , టిఆర్ఎస్ కార్యకర్తలు , తెలంగాణ జాగృతి కార్యకర్తలు , భారీ సంఖ్యలో పాల్గొన్నారు .

# రెండవ రోజు మంచి రెడ్డిని ప్రశ్నించిన ఈడి అధికారులు

**మంచి రెడ్డి బ్యాంకు లావాదేవీలపై ఈ డి అధికారుల ఆరా**

**ప్రాథమిక విచారణలో భాగంగానే ప్రశ్నించిన ఈ డి అధికారులు**



రంగారెడ్డి, వార్త మిర్రర్ : రంగారెడ్డి జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఈడీ అధికారులు రెండవ రోజు కూడా ప్రశ్నించారు . ఈడీ కార్యాలయంలో అధికారులు ఆయనను సుదీర్ఘంగా విచారించారు . మంగళవారం నాడు తొలిసారిగా మంచి రెడ్డి కిషన్ రెడ్డి ఫెమా నిబంధనలను ఉల్లంఘించారన్న కారణంగా ప్రశ్నించిన విషయం తెలిసిందే. ఈడి అధికారుల ఆదేశాల మేరకు బుధవారం నాడు మంచి రెడ్డి కిషన్ రెడ్డి తన బ్యాంకు లావాదేవీలతో విచారణకు హాజరయ్యారు . కిషన్ రెడ్డి బ్యాంకు ఖాతాలు పరిశీలించిన అధికారులు కొన్ని లావాదేవీలపై ఆరా తీసినట్లు తెలిసింది . ఢిల్లీ మద్యం కుంభకోణంలో రాష్ట్రంలో వరుసపెట్టి ఈడీ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో అధికార పార్టీకి చెందిన నాయకులు సానిభూతిపరులను ప్రశ్నించడం హాట్ టాపిక్ గా మారింది. తాజాగా అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేను పిలిపించి ప్రశ్నిస్తుండటం ప్రాధాన్యం సతరించుకున్నది . ఈ విషయంపై మాట్లాడేందుకు ఈడీ అధికారులు నిరాకరిస్తున్నారు . కేసు నమోదు కాలేదని , ప్రాథమిక దర్యాప్తులో భాగంగానే ఆయనను మౌఖికంగా విచారిస్తున్నట్లు వెల్లడించారు . విచారణలో భాగంగా ఏమైనా ఆధారాలు లభిస్తే అవసరమైతే ఈడీ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనున్నట్లు సమాచారం .

# మాజీ సర్పంచ్ బీ కే యాదవ్ సేవలు మరువలేనివి

**ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం**





వార్త మిర్రర్ నిఘా ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం మాజీ సర్పంచ్ బద్దుల కృష్ణయ్య యాదవ్ గ్రామానికి చేసిన సేవలు మరువలేనివని సంస్థాన్ నారాయణపురం ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బద్దుల కృష్ణయ్య యాదవ్ జ్ఞాపకార్థం బికే యాదవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని జెడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేష్, సింగిల్ విండో చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, ఎంపీటీసీ బచ్చనబోని గాలయ్య యాదవ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉమా ప్రేమ చందర్ రెడ్డి మాట్లాడుతూ బద్దుల కృష్ణయ్య యాదవ్ జ్ఞాపకార్థం, పేదల కోసం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ప్రతి ఒక్కరూ ఉచిత వైద్య సేవ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని, ఉచితంగా అందజేసే మందులను తీసుకొని ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు. జెడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేష్ మాట్లాడుతూ పేదల పట్ల సామాజిక స్పృహతో బి కే యాదవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులోనూ ఇలాగే ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. సింగల్ విండో చైర్మన్ జక్కిడి జంగారెడ్డి మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు ద్వారా పేదలకు మేలు చేసినట్లు అవుతుందని అన్నారు. ఎంపీటీసీ బచ్చనబోని బాలయ్య యాదవ్ మాట్లాడుతూ పేదల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలన్న నిర్ణయం తీసుకున్న బి కే యాదవ్ ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమానికి బికే యాదవ్ ఫౌండేషన్ అధ్యక్షుడు వద్దేపల్లి రాములు సాగర్ అధ్యక్షత వహించగా, భువనగిరి యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ, సంస్థాన్ నారాయణపురం మండలం బిజెపి నాయకుడు ఉప్పల లింగస్వామి, బి కే యాదవ్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి బద్దుల మురళీకృష్ణ యాదవ్, ఉపాధ్యక్షుడు బద్దుల రామ్ నరేష్ యాదవ్, వైయస్సార్ టిపి మండల పార్టీ అధ్యక్షుడు బైకని నరేందర్ యాదవ్, బిజెపి నాయకుడు రాసాల యాదగిరి సాగర్, గోకుల్ యాదవ సహకార సంఘం డైరెక్టర్లు ఎడ్ల సతీష్ యాదవ్, కడారి మల్లేష్ యాదవ్, శ్రీ వెంకటేశ్వర రజక సహకార సంఘం అధ్యక్షుడు ఉప్పల వెంకటేష్, పాలకూర్ల యాదయ్య గౌడ్, చిలువేరు జంగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకుడు నల్లబోతు సురేష్ యాదవ్, సోమనబోయిన లింగస్వామి యాదవ్, అభయ్ ఆస్పత్రి వైద్యులు, చౌటుప్పల్ శ్రీ సాయి దంత వైద్యశాల డాక్టర్ నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

# బీసీ అభ్యర్థిని నిలిపే పార్టీకే బడుగులు మద్దతునివ్వాలి

**మూడు ప్రధాన పార్టీలు ఒకే సామాజిక వర్గానికి పెద్ద పీట**

**బీసీ అభ్యర్థికే అవకాశం ఇస్తామంటున్న బీఎస్పీ**

**బీసీ అభ్యర్థిని నిలబెడితే బీఎస్పీకే మద్దతు ఇవ్వాలి**

**బీసీ రాజ్యాధికార సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ బద్దుల శ్రీధర్ యాదవ్**



వార్తా మిర్రర్ నిఘా ప్రతినిధి : మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికలో బీసీ అభ్యర్థిని బరిలోకి దించే పార్టీకే బడుగు బలహీన వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వాలని బీసీ రాజ్యాధికార సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ బద్దుల శ్రీధర్ యాదవ్ కోరారు. అధికార టీఆర్ఎస్, బిజెపి తో పాటు, కాంగ్రెస్ పార్టీ కూడా ఆధిపత్య కులాలకు చెందిన వారికే అవకాశం ఇచ్చి, కేవలం ఒక్క సామాజిక వర్గానికే పెద్ద పీట వేయాలని చూస్తున్నాయని మండిపడ్డారు. సామాజిక సమీకరణాలను ఏమాత్రం పరిగణలోకి తీసుకోకుండా, ప్రధాన పార్టీలు చేస్తున్న ఈ మోసాన్ని బడుగు బలహీన వర్గాల ప్రజలు గమనించాలని సూచించారు. మునుగోడు ఉపఎన్నికలో బీసీ అభ్యర్థికే అవకాశం కల్పిస్తామని బి ఎస్ పి రాష్ట్ర కోఆర్డినేటర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఇప్పటికే ప్రకటించారని, ఒకవేళ ఎన్నికలలో బి ఎస్ పి బి సి అభ్యర్థిని రంగంలోకి దించితే, ఆ పార్టీకి బడుగు బలహీన వర్గాల ప్రజలు దన్నుగా నిలిచి తమ సత్తా చాటాలని కోరారు. బీసీలంతా ఏకమైతే మునుగోడు ఉప ఎన్నిక లో బీసీ అభ్యర్థి విజయం సాధించి చట్టసభలో అడుగుపెడతారని అన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు ప్రమాద బీమాను 10 లక్షలకు పెంచాలి: రేవంత్‌రెడ్డి



హైదరాబాద్ : భవన నిర్మాణ సమయంలో ప్రమాదవశాత్తు మరణించిన కార్మికులకు ఇచ్చే ప్రమాద బీమాను రూ. 10 లక్షలకు పెంచాలని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రమాదంలో గాయపడిన వారికి రూ. 5 లక్షల బీమా, కోలుకునే వరకు నెలకు రూ. 5 వేల సాయం అందించాలన్నారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరుతూ భవన నిర్మాణ కార్మిక సంఘం( బీఎన్‌కేఆర్ఎస) ప్రతినిధులు రేవంత్‌రెడ్డిని బుధవారం ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు ఈఎసఐ హాస్పిటల్ సదుపాయాలు, కార్మికుల పిల్లలకు కార్పొరేట్ స్కూళ్లలో 5శాతం సీట్లు, విదేశాల్లో చదువుకునేందుకు స్కాలర్షిప్‌లు, కల్పించాలని డిమాండ్ చేశారు. కాగా, అక్టోబరు 6న ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొనాలని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని అలయ్‌బలయ్ ఫౌండేషన్ చైర్మన్ బండారు విజయలక్ష్మి కోరారు. బుధవారం రేవంత్‌ను ఆయన నివాసంలో కలిసిన ఆమె కార్యక్రమ ఆహ్వాన పత్రికను అందించారు.

**గాంధీభవన్‌లో బతుకమ్మ వేడుక**

కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో గాంధీభవన్‌లో బుధవారం బతుకమ్మ పండుగ వేడుకలు నిర్వహించారు. ఈ బతుకమ్మ సంబరాల్లో పార్టీ ఎమ్మెల్యే సీతక్క, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు, నగర అధ్యక్షురాలు వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


## ఆహ్వానం

వార్త మిర్రర్ తెలుగు దినపత్రిక

వార్త మిర్రర్ తెలుగు డిజిటల్ పత్రికలో

పనిచేయడానికి జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.

మండల కేంద్రాలలో పనిచేయడానికి

కంట్రీ బ్యూటర్లు కావలెను. ఆసక్తి ఉన్నవారు.

సంప్రదించండి

ఉప్పల వెంకటేష్, నెట్ వర్క్ ఇంచార్జీ

919949222450



## సంగెం గ్రామంలో బతుకమ్మ చీరలు పంపిణీ

**మరియు దుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మరియు వైస్ ఎంపీపీ చీటి వెంకటరావు. స్వరూప.**

వార్త మిర్రర్ కోరుట్ల. సెప్టెంబర్ 28 : తెలంగాణ ఆడబిడ్డలకు ముఖ్యమంత్రి కెసిఆర్ . బతుకమ్మ పండుగ కానుకగా ఇచ్చే బతుకమ్మ చీరలు, ఈరోజు కోరుట్ల మండలంలోని సంగెం గ్రామంలో లి కోరుట్ల శాసన సభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆదేశాల మేరకు జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు చీటీ వెంకటరావు మరియు కోరుట్ల వైస్ ఎంపీపీ చీటి స్వరూప లి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా లి చీటి వెంకటరావు స్వరూపలి మాట్లాడుతూ రాష్ట్రంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడబిడ్డలకు రూ. 338కోట్లు ఖర్చు చేసి చేనేత చీరలను 32 రకాల డిజైన్లతో బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెప్యాల నరసయ్య ఉప సర్పంచ్ సాగరిక గ్రామ శాఖ అధ్యక్షుడు సూదవేని భూమయ్య ఆలయ చైర్మన్ ఆనందం పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ వార్డు మెంబర్లు మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు




## దసరా సెలవుల్లో పాఠశాల నడుపుతున్న నారాయణ విద్యా సంస్థల పై చర్యలు తీసుకోవాలి: ఎస్ఎఫ్ఐ

మిర్యాలగూడ వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము రాష్ట్రంలోని విద్యా సంస్థలకు ఈనెల 25 నుండి పాఠశాలలకు సెలవులు ప్రకటించిందని కానీ మిర్యాలగూడ పట్టణంలో నాగార్జున నగర్ లో ఉన్న నారాయణ పాఠశాలలో విద్యార్థులకు సెలవులు ఇవ్వకుండా పాఠశాలలు నడుపుతూ ఉంటే ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు పాఠశాలకు వెళ్లి యాజమాన్యంనీ ఇదేంటని ప్రశ్నిస్తే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని, విద్యార్థులకు సెలవులు ఇవ్వకుండా ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల నడుపుతున్న నారాయణ విద్యాసంస్థల పై నల్గొండ జిల్లా విద్యాశాఖ అధికారి, మిర్యాలగూడ విద్యాశాఖాధికారి చూస్తూ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం పట్టణ కార్యదర్శి జగన్ నాయక్ అన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యాశాఖ అధికారులను శాసిస్తున్నారు అన్నడానికి ఇది ఒక ఉదాహరణ అని అన్నారు. నారాయణ, చైతన్య వంటి కార్పొరేట్ విద్యాసంస్థలు మిర్యాలగూడ ప్రాంతములకు వచ్చి విద్యను వ్యాపారంగా మార్చుకున్నారని వారు అన్నారు. ఈ పాఠశాల పై చర్య తీసుకోకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ని కలిసి జిల్లా విద్యాశాఖ అధికారుల పై ఫిర్యాదు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ సభ్యుడు ఉపేందర్ ,అఖిల్, స్వామి, చిన్ని ,వరుణ్ ,మహేష్ మొదలగు వారు పాల్గొన్నారు.



## నల్లగొండ రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల యూనియన్ మదర్ డైరీ ఎన్నికల్లో టిఆర్ఎస్ ప్యానల్ కైవసం

**కస్తూరి పాండు ఘనవిజయం**

యాదాద్రి వార్త మిర్రర్ : నల్లగొండ రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార యూనియన్ లిమిటెడ్ మదర్ డైరీ ఎన్నికల్లో టిఆర్ఎస్ గెలవడం మా ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సహకారంతో ఘన విజయం సాధించామని తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తూ చిరు సన్మానం చేయడం జరిగింది అన్నారు కస్తూరి పాండు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ సభ్యులు టిఆర్ఎస్ జిల్లా నాయకులు పాల్గొన్నారు



## యాదాద్రి జిల్లా పర్యటక ప్రాంతాలను అభివృద్ధి చేయండి పర్యాటక శాఖ చైర్మన్ ఉప్పలను కోరిన భువనగిరి టిఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ : రాష్ట్ర టూరిజం శాఖ చైర్ పర్సన్ ఉప్పల శ్రీనివాస్ ని కలిసి జిల్లా పర్యటక ప్రాంతాల గురించి వివరిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లాలో భువనగిరి ఖిల్లాతో పాటు జిల్లాలో ఉన్న వివిధ ప్రాచుర్యం లోకి రానటువంటి పర్యాటక ప్రాంతాలను గుర్తించి వాటిని ప్రచారంలోకి తీసుకురావాలని పర్యటక ప్రాంతాలని అభివృద్ధి చేయడం ద్వారా పర్యాటకుల సంఖ్య పెరుగుతుందని తద్వారా ఆదాయాన్ని కూడా పొందవచ్చని జిల్లాలోని యువతీ యువకులకు ప్రజలకు ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి లభిస్తుందని. అన్నారు భువనగిరి టిఆర్ఎస్ నాయకులు తాజ్పూర్ శ్రీనివాస్. టిఆర్ఎస్ నాయకులు అశోక్ పాల్గొన్నారు

# మిర్యాలగూడ జిల్లా సాధన కోసం నాలుగో రోజు 24గంటల నిరాహార దీక్ష

మిర్యాలగూడ వార్త మిర్రర్ : మిర్యాలగూడ జిల్లా సాధన దిశగా గత ఎనిమిది నెలలుగా అనేక ఉద్యమాలు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు విజ్ఞాపన పత్రాలు ఇస్తున్న ఉద్యమకారులు గత నాలుగు రోజులుగా మిర్యాలగూడ పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద నిరాహార దీక్షలు చేపడుతున్నారు. నాలుగో రోజు దీక్ష లో భాగంగా బీసీ విద్యార్థి సంఘం నాయకులు మద్ది శంకు యాదవ్ నిరాహారదీక్ష చేపట్టారు. యాదవ ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షుడు గుడిపాటి కోటయ్య పూలమాలవేసి దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ మిర్యాలగూడ, హుజూర్ నగర్, నాగార్జునసాగర్ నియోజకవర్గాల తో కూడిన మిర్యాలగూడ ను జిల్లాగా ఏర్పాటు చేయాలని ఈ మూడు నియోజకవర్గాలను వాణిజ్యపరంగా, పారిశ్రామికంగా అన్ని వనరులు ఉండి జిల్లాగా ఏర్పడ్డ పోకపోవడం బాధాకరమని అన్నారు. ఈ ప్రాంత ప్రజలు మిర్యాలగూడ జిల్లాగా ప్రకటించాలనే ఆకాంక్ష ప్రజల్లో బలంగా ఉన్నది అని అన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని మిర్యాలగూడ జిల్లాగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సరణాలు వెంకన్న, జిల్లా ప్రచార కార్యదర్శి దారం మల్లేష్, శ్రీవాస్తవ, మహేష్, బిక్షం కాంగ్రెస్ నాయకులు సలీం, మోసిన్ అలీ తదితరులు పాల్గొన్నారు.



# డ్రైవర్ల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తాం



**ఆర్ఎస్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాచకొండ శ్రీనివాస చారి**

చౌటుప్పల్ వార్త మిర్రర్: చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో గల బస్టాండ్ ఆవరణలో ఉన్న డ్రైవర్స్ యూనియన్ కమిటీ యందు బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రథసారథి సంక్షేమ పోరాట సమితి (ఆర్ ఎస్ పి ఎస్) రాష్ట్ర అధ్యక్షులు రాచకొండ శ్రీనివాస చారి హాజరై మాట్లాడుతూ.. మునుగోడు నియోజకవర్గంలో ఆల్ డ్రైవర్స్ ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని తెలిపారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో గల లక్కారం పరిధిలో ఉన్న జయశ్రీ ఫంక్షన్ హాల్ లో అక్టోబర్ ఒకటో తేదీ శనివారం రోజున ఉదయం 10 గంటలకు డ్రైవర్ల సమస్యపై సమావేశం నిర్వహిస్తున్నామని, ఈ సమావేశానికి మునుగోడు నియోజకవర్గం లోని ఏడు మండలాల ఆల్ డ్రైవర్స్ హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జనగాం వెంకటేష్, సుర్కంటి బాల్ రెడ్డి, పెద్దగోని మైసయ్య, శ్రీనివాస్, డ్రైవర్లు శ్రీశైలం, సత్యం, లక్ష్మయ్య, వెంకటేష్, బిక్షం, విష్ణు, బసవయ్య, బిక్షపతి, దర్శన్, శ్రీశైలం, యోగి తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డికొమురయ్య విగ్రహాన్నీ ఆవిష్కరించిన టి పి సి సి మెంబర్ బీర్ల అయిలయ్య

యాదాద్రి వార్త మిర్రర్ : జనగామ జిల్లా బచ్చనపేట మండలం నాగిరెడ్డిపల్లి గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దోడ్డి కొమురయ్య విగ్రహాన్నీ ఆవిష్కరించిన టీపీసీసీ మెంబర్,ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బీర్ల అయిలయ్య. సభను ఉద్దేశించి మాట్లాడుతూ కొమరయ్య సాహసాలను వివరిస్తూ నియంత నిజాం పాలనని అంతమువ్వడానికి దొడ్డి కొమరయ్య తెలంగాణ భగత్ సింగ్ అని కొనియాడారు ప్రపంచ చరిత్రలో దొడ్డి కొమరయ్య చిరస్థాయిగా నిలిచారని అన్నారు ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మండల నాగిరెడ్డిపల్లి గ్రామ కురుమ సంఘం నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు





## ఆడపడుచులకు బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**అమంగల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి**

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 28 : రంగారెడ్డి జిల్లా దేవకి గార్డెన్లోని తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన వివిధ గ్రామాల నుండి విచ్చేసిన మహిళా తల్లులకు బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సీఎల్ శ్రీనివాస్ యాదవ్ తరకొండపల్లి మండల్ రైతు మండల అధ్యక్షుడు పద్మ నరసింహ గారు జడ్పీ కో ఆప్షన్ నెంబర్ ముజా బుర్ రెహమాన్, ఎంపీటీసీ సుధాకర్ రెడ్డి, సర్పంచులు రమేష్, చంద్రయ్య, స్వప్న భాస్కర్ రెడ్డి, ధరణి శివశంకర్, రాజు, రాజేందర్ రెడ్డి వరలక్ష్మి, శ్యాంసుందర్ రెడ్డి, ఎంపీడీవో రాఘవులు, ఎమ్మార్వో కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు

## భగత్ సింగ్ నివాళులర్పించిన రాష్ట్ర సగర సంఘం నేత శేఖర్ సాగర్

యాదాద్రి వార్త మిర్రర్ : భగత్ సింగ్ జయంతి సందర్భంగా ఫిలింనగర్ సగర సంఘం వారి ఆహ్వానం మేరకు తెలంగాణ రాష్ట్ర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర హాజరు అవ్వడం జరిగినది.వారు భగత్ సింగ్ విగ్రహం నకు పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగినది.అనంతరం ఉప్పరి శేఖర్ సగర ని ఫిలింనగర్ సగర సంఘం వారు శాలువాతో సన్మానించుకున్నారు, అనంతరం అన్నదానం కార్యక్రమం లో పాల్గొనడం జరిగినది.ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైద్రాబాద్ సగర సంఘం అధ్యక్షులు మోడల రవిసగర,గ్రేటర్ సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ అస్కని కృష్ణ సగర,భగత్ సింగ్ జయంతి సందర్బంగ అన్నదానం చేసిన వేముల వెంకటయ్య సగర,గ్రేటర్ యువజన సంఘం అధ్యక్షులు ఎర్రంశెట్టి సీతారాం సగర,ఫిలింనగర్ సగర సంఘం గౌరవ సలహదారులు దిండి వెంకటస్వామి సగర(బస్తీ




అధ్యక్షులు) చీర్ల అస్కని నాగారాజు,చీర్ల రామచంద్రయ్య, ప్రధాన కార్యధర్షి రవి సగర, బస్తీ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగేందర్ తదితర బస్తీ వాసులు పాల్గొన్నారు.



## లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో హుండీ లెక్కింపు

రేగొండ : వార్త మిర్రర్ : శ్రీ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానము, కొడవటంచ ఆలయ ప్రాంగణంలో బుధవారం రోజున ఉదయంనుండి స్వామివారి హుండీలు విప్పి లెక్కించగా నోట్ల ద్వారా రూ. 15,70,461 మరియు నాణెములు ద్వారా రూ. 1,10,366-00, మొత్తం రూ. 16,80,827-00లు వచ్చినవి. ఆలయ ఈవో బిల్ల శ్రీనివాస్ ఆలయ కమిటీ చైర్మన్ మాదాడి అనిత కరుణాకర్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ పరిశీలకులు అనిల్ కుమార్, ఆలయ పోలీస్ అధికారులు రవీందర్, కిరణ్, ఆలయ డైరెక్టర్లు కుమారస్వామి, పోగుసుమన్, మోరేరాజేశ్వర్ రావు, శంకర్, నరేష్, గ్రామ పెద్దలు శివాజీ, భాస్కర్, పబ్బఓదెలు, సంపత్ రావు మరియు నిమ్మల రాజు భజన బృందాలు, భక్తులు పాల్గొన్నారు...



## తెలుగు సాహితి వినీలాకాశంలో వేగుచుక్క - గుర్రం జాషువా

మిర్యాలగూడ వార్త మిర్రర్ 28 : గుర్రం జాషువా 127 వ జయంతిని సాహితీ కౌముది సంస్థ ఆధ్వర్యంలో బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక అమరవీరుల స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి సంస్థ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలుగు సాహితీ కౌముది సంస్థ అధ్యక్షులు రావిరాల అంజయ్య, ప్రధాన కార్యదర్శి రాపోలు పరమేశు లు మాట్లాడుతూ కవిత్వమే ఆయుధంగా మూఢాచారాలు పై తిరగబడ్డ ఆధునిక తెలుగు కవి గుర్రం జాషువా అని అన్నారు. వడగాడ్పు ల జీవితం, వెన్నెల నా సాహిత్య మంటూ పేదరికం, వర్గ సంఘర్షణ, ఆర్థిక అసమానతలపై పోరాడిన అభ్యుదయ కవి అని అన్నారు. ఆయన సాహిత్యం సమకాలీన సమాజంలో ప్రాధాన్యం సంతరించుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ముఖ్య సలహాదారు కస్తూరి ప్రభాకర్, ఉపాధ్యక్షుడు వడ్డేపల్లి వెంకటేష్, కోశాధికారి వంగాల సైదాచారి, గుడిపాటి కోటయ్య, దిరవత్ అరుణ, తోట యుగేందర్, కే బాబు, అమృతం, నరేందర్ రెడ్డి, శ్రీను, రవీంద్ర చారి, గాయకులు రమణ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతిపక్ష పార్టీలకు గుబులు పుట్టిస్తున్న వైఎస్ఆర్టీపీ

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 28 : రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం చుక్కాపూర్ గ్రామంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ జెండాను తగలబెట్టిన ప్రతిపక్షాలు ఈ విషయంపై కల్వకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి చీమర్ల అర్జున్ రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ టిపి ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతూ పోతున్న విషయాన్ని గ్రహించి ఎక్కడ ప్రజల్లో నాటకపోతుందో అని తెలుసుకున్న ప్రతిపక్షాలు భయంతో వైయస్సార్ తెలంగాణ పార్టీ జెండాను తగలబెట్టడం గుర్తుతెలియని పార్టీ నేతలు మీరు ఇవన్నీ చేసిన ప్రజల్లో మా పై ఉన్న నమ్మకాన్ని ఓర్వలేక మీరెన్ని చేసిన ప్రజలకు వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు మర్చిపోలేరు వారి సంక్షేమ పథకాలను మరువలేరు అని చీమర్ల అర్జున్ రెడ్డి అన్నారు



## ఆర్థిక సహాయం అందజేత

చౌటుప్పల్ వార్త మిర్రర్: మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చౌటుప్పల్ మున్సిపాలిటీ ఆరో వార్డు లో ఇటీవల మరణించిన బండు అంజయ్య కు, అనారోగ్యంతో బాధపడుతున్న కేతరాజు లక్ష్మమ్మకు, యాక్సిడెంట్లోకాలు విరిగిన కేతరాజు లక్ష్మయ్య కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన అభివృద్ధి ప్రదాత, నిరుపేదలకు అండగా ఉండే నాయకులు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి. మున్సిపాలిటీ అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్ చేతులమీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు రావుల ముత్యాలు, రావుల లింగస్వామి, కేతరాజు బాలకృష్ణ, రావు ల నాగరాజు, కేతరాజు అంజయ్య, కొయ్యడ శేఖర్, నరేందర్ రెడ్డి, అస్లాం ఖాన్ తదితరులు పాల్గొన్నారు



## మృతుని కుటుంబాన్ని పరామర్శించి సహాయం అందించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 28 : కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం కోయల బుడ్డా తండాలో మృతుని కుటుంబానికి ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం మండల కేంద్రానికి చెందిన కొయ్యల బుడ్డా రాములు అనారోగ్యానికి గురై మృతి మృతిచెందిన విషయం తెలుసుకుని ఐక్యతా పౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఫౌండేషన్ చైర్మన్ ఎన్నారై సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సమకూర్చిన ఐదువేల రూపాయలను మృతుని కుటుంబ సభ్యులకు అందించారు ఈ కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి పుల్లయ్య ఐక్యతా ఫౌండేషన్ సభ్యులు రమేశ్ నాయక్ కొండల్ జగన్ వంశీతోపాటు తదితరులు ఉన్నారు



## సొంత డబ్బులతో కల్వెట్ నిర్మిస్తున్న సర్పంచ్ గోదాదేవి ఎగిరే శెట్టి సత్యం

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 28 : రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మున్సిపాలిటీ శెట్టిపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ ?22000 రూపాయల సొంత నిధులతో కల్ వేట్ నిర్మాణంగత కొంతకాలంగా కురుస్తున్న భారీ వర్షాలతో శెట్టిపల్లి వాగు వస్తున్న విషయం మన అందరికీ తెలిసిందే.అయితే వాగు రావడంతో రైతులకు వాగు దాటి బావుల దగ్గరకి వెళ్లాలంటే గగనమవుతుంది.కాగా రైతుల సమస్యను తెలుసుకున్న మన గ్రామ సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవిసత్యం వెంటనే స్పందించి తన సొంత ఖర్చులతో ?22000 గూణలు తెప్పించి “ కుమ్మరి చిరంజీవి బావి దగ్గర కల్ వేట్ ఏర్పాటు చేయడం జరిగింది. సర్పంచ్ గారు చేసిన ఈ మంచి పనికి రైతులందరూ ఎంతో ఆనందం వ్యక్తం చేస్తూ, సర్పంచ్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటయ్య, ఎస్. వెంకటయ్య, కుమ్మరి శ్రీను,కుమ్మరి శంకరయ్య, బోగరాజు లక్ష్మయ్య, కట్ట రాములు,భారయ్య తదితరులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు



## కెసిఆర్ రాష్ట్ర అభివృద్ధిని మరిచి ఫామ్ హౌస్‌కే పరిమితమైండు: పాల్వాయి స్రవంతి

చౌటుప్పల్, వార్త మిర్రర్: కెసిఆర్ కు బై ఎలక్షన్స్ వస్తేనే అభివృద్ధి కనబడుతుందని రాష్ట్ర అభివృద్ధిని కెసిఆర్ ఏనాడో మరిచారని మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి అన్నారు. బుధవారం చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ లో భాగంగా మునుగోడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ బిజెపి పార్టీలు ధన బలంతో వస్తు మరల ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని వీటివల్ల దేశంలో, రాష్ట్రంలో, పేద మధ్యతరగతి ప్రజలు బ్రతకలేని పరిస్థితి ఉందన్నారు. కెసిఆర్ ఫామ్ హౌస్ కె పరిమితమై రాష్ట్ర అభివృద్ధిని ఏనాడో మరిచారన్నారు. దేశంలో మోడీ ప్రభుత్వం గ్యాస్, పెట్రోల్, డీజిల్, ధరలు పెంచడంతో సామాన్యులు నిత్యావసర వస్తువులు కొనుక్కోలేని పరిస్థితి దాపురించిందన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలే తగిన బుద్ధి చెప్పాలన్నారు. దేశం, రాష్ట్రం, అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందన్నారు. మునుగోడు ఆడపడుచు గా నన్ను ఆదరించి ఆశీర్వదించి ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ధర్మాజీగూడెం గ్రామ ఇన్చార్జి దండెం రాంరెడ్డి, డిసిసి కార్యదర్శి ఆకుల ఇంద్రసేనారెడ్డి, జిల్లా నాయకులు బోయ రామచంద్రం, లందగిరి భీమయ్య, ఊదరి శ్యామ్, మండల నాయకులు బోయ దేవేందర్, ఊదరి నరసింహ, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వల్లబోతు నారాయణ, గ్రామ మాజీ ఉపసర్పంచ్ బత్తుల శ్రీహరి, నాయకులు ఊదరి శ్రీనివాస్, రాచకొండ భార్గవ్, కొంతం నరసింహారెడ్డి, కొంతం జంగారెడ్డి, ఊదరి రవి డాకోజి సతీష్, ఐతరాజు సత్తయ్య, వల్లబోతు భాస్కర్, జువ్వి నరసింహ, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# పాలకులే పరిశ్రమలతో కుమ్మక్కై ప్రజల ప్రాణాలను హరిస్తున్నారు: దండెం రాంరెడ్డి

చౌటుప్పల్, వార్త మిర్రర్: టిఆర్ఎస్ ప్రభుత్వానికి ఉప ఎన్నికల మీద ఉన్న శ్రద్ధ చౌటుప్పల్ మండలంలో చుట్టూ ఉన్న కాలుష్య పరిశ్రమల వల్ల ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని. రైతులు తమ వ్యవసాయ బావుల బోరులలో నీరు కలిసితమై పంటలు పండక అప్పుల పాలవుతూ ప్రాణాలు కోల్పోతున్నారనే ధ్యాస లేదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ధర్మాజీ గూడెం గ్రామ ఇన్చార్జి దండెం రాంరెడ్డి మండిపడ్డారు. బుధవారం చౌటుప్పల మండలం ధర్మోజి గూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గడప గడప ప్రచారంలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు దండెం రాంరెడ్డి పాల్గొని మాట్లాడుతూ పాలకులే పరిశ్రమ యాజమాన్యంతో కుమ్మక్కై ప్రజల ప్రాణాలను హరిస్తున్నారని అన్నారు. కెసిఆర్ కు రాష్ట్రంలో బై ఎలక్షన్ వస్తేనే ఆ నియోజకవర్గ అభివృద్ధి కనబడుతుందని లేకుంటే కనబడదని ఎద్దేవ చేశారు. ఒకపక్క దేశాన్ని బిజెపి మరోపక్క రాష్ట్రాన్ని టిఆర్ఎస్ పార్టీలు పందికొక్కుల్లా దోచుకుంటున్నారని అన్నారు. మునుగోడు నియోజకవర్గం లో టిఆర్ఎస్, బిజెపి, పార్టీలు ప్రజా ప్రతినిధులను కొంటూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవించేది బ్రతికించేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్నారు. దేశం, రాష్ట్రం, అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. డబ్బులతో రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్ టీఆర్ఎస్ పార్టీలకు మునుగోడులో ప్రజలే తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. మునుగోడు ఆడబిడ్డగా పాల్వాయి స్రవంతికి ప్రతి గ్రామంలో మహిళలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ప్రజాబలంతో మహిళలోకం అండతో మునుగోడులో పాల్వాయి స్రవంతి గెలిచి తీరుతుందన్నారు. ఈ



కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బోయ రామచంద్రం, లందగిరి భీమయ్య మండల నాయకులు ఊదరి శీను, రాచకొండ భార్గవ్, ఊదరి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# భగత్‌సింగ్‌ని యువత స్ఫూర్తి తీసుకోవాలి

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చన గోని గాలయ్య యాదవ్



సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : భగత్ సింగ్ ని యువత స్ఫూర్తిగా తీసుకోవాలి అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చన గొని గాలయ్య యాదవ్ అన్నారు. భగత్ సింగ్ 115 వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వము అధికారికంగా జయంతిని నిర్వహించాలని అన్నారు.నేటి యువతకు రాజకీయ నాయకులు భగత్ సింగ్ ని ఆదర్శంగా తీసుకుని ప్రభుత్వ విధానాలపై పోరాటం నిర్వహించాలని పిలుపునిచ్చారు.పార్లమెంట్ ఆవరణంలో భగత్ సింగ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదేవిధంగా భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాలలో చేర్చి భావితరాలకు స్ఫూర్తినిచ్చే విధంగా విద్యార్థులను చైతన్య పరచాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్,మాజీ సర్పంచ్ దేశిడి నరేందర్ రెడ్డి,కలకొండ సంజీవ, చిలివేలు అంజయ్య,ఎర్రోళ్ల లింగయ్య,సింగపంగా రమేష్, పందుల యాదగిరి,పల్లె మల్లారెడ్డి, చింతకింది ముత్యాలు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్.టిఆర్ఎస్ నుండి బీజేపీలో చేరికలు

సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : కాంగ్రెస్,టి ఆర్ ఎస్ పార్టీలో నుంచి తాజా మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో ఉప్పరగోని చిన్న యాదయ్య, పెద్దగోని కృష్ణయ్య, దువ్వ అంజయ్య,పులమోని రామచంద్రం, ఎర్రోళ్ల చంద్రయ్య, ఎడ్ల నరసింహ, పూలమోని శంకర్, దుర్గం భిక్షం, ఉప్పరమొని గాలయ్య, దుర్గం వెంకటయ్య, పాలకూర్ల మహేష్ లను బిజెపి పార్టీలో రాజగోపాల్ రెడ్డి సమక్షంలో బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం పార్టీ లో చేరిన వారు మాట్లాడుతూ రాజగోపాల్ రెడ్డి మునుగోడు ఎమ్మెల్యే పదవికి రాజీనామాతో తెలంగాణ మొత్తం మునుగోడు వైపు చూస్తుందని రాజగోపాల్ రెడ్డి గెలుపులో భాగం పాలుపంచుకోవాలని ఆయన విజయానికి మా యొక్క పాత్ర కూడా ఉండాలని మేము బిజెపి పార్టీలో చేరడం జరిగిందని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి,నారాయణపురం మాజీ సర్పంచ్ కొన్ రేడ్డి నరసింహ,రాచకొండ గిరి,గంట రాజు సాగర్ తదితరులు పాల్గొన్నారు



# కష్టపడి చదివితే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచు

**పేద కుటుంబంలో పుట్టి... ఎంతోమందికి ఆదర్శం**

**గ్రామాని అభివృద్ధి పథంలో తీసుకు వెళ్ల పక్క గ్రామాలకి ఆదర్శం**

**తల్లిదండ్రులు పిల్లల చదువుల పై దృష్టిసారించాలి: గుండు ముత్తయ్య గౌడ్**



వార్తా మిర్రర్, యాదాద్రి : చిన్న పల్లెటూరిలో... కడు పేద కుటుంబంలో పుట్టిన గుండు ముత్తయ్య గౌడ్ జర్నలిస్టు వృత్తి కొనసాగిస్తూ హైదరాబాద్ లో స్థిరపడి పలువురికి ఆదర్శంగా నిలిచారు. జర్నలిస్టు వృత్తిలోకి తన చిన్ననాటి స్నేహితులను పెట్టించి వారు కూడా హైదరాబాద్ లో ఉన్నత స్థానంలో స్థిరపడటానికి సహకరం అందించారు. తాను స్థిరపడిన తర్వాత తన పుట్టిన గడ్డకు కూడా ఎదైన చేయాలన్న ఉద్దేశంతో పెద్ద కుమారుడు గుండు మనీష్ గౌడ్ ను గ్రామ సర్పంచ్ గా పోటి చేయించి వడాయి గూడెం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారు. మనీష్ చేసిన సేవలు అభివృద్ధికి ఉత్తమ సర్పంచ్ గా ఎన్నికై రాష్ట్ర స్థాయిలో పలు అవార్డులు అందుకున్నారు. రెండవ కుమారుడు గుండు అభిలాష్ గౌడ్ చదవుల్లో చిన్నపటి నుండి ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉన్నత చదువుల కోసం రెండు నెలల క్రితం అమెరికా వెళ్లాడు. అక్కడి యునివర్సిటీ నుండి క్రికెట్ జట్టుకు ఎంపికై కొలంబస్ లో ఆడుతున్నారు. తన మూడవ కుమారుడు గుండు సాయి తేజ కూడా పంజాబ్ జలందర్ ఎల్ పి యు లో బీటెక్ పూర్తి చేసి వచ్చే ఏడాదిలో ఉన్నత చదువుల కోసం అమెరికా యునివర్సిటీకి వెళ్లనున్నాడు. ఈ మేరకు జి అర్ ఈ పరీక్షలో అర్హత సాధించాడు. కరొనా కష్టకాలంలో సర్పంచ్ మనీష్ తో పాటు తన ఇద్దరు కుమారులు వారి ప్యాకెట్ డబ్బులతో గ్రామంలో పెద కుటుంబాలకు బియ్యం, నూనె, పప్పులు, కూరగాయలు ఉచితంగా అందజేయడం సమాజం పట్ల వారికి ఉన్న బాధ్యతను తెలియజేసింది. గుండు ముత్తయ్య గౌడ్ మాట్లాడుతూ చదువులో రాణిస్తే ఏ రంగంలో నైన ముందుకు వెళ్లి వచ్చని తల్లిదండ్రులు పిల్లల చదువులపై దృష్టి సారించాలని సూచించారు. జీవితంలో కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని కష్టపడ్డ వారికి తప్పకుండా ఫలితం ఉంటుందని పేర్కొన్నారు.



## జీడిమెట్ల డివిజన్ పరిధిలోని, అయోధ్య నగర్ లో పెండింగ్లో ఉన్న సిసి రోడ్లను పూర్తి చేయిస్తా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం. ప్రతాప్

వార్త మిర్రర్ సెప్టెంబర్ 28 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం : 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని, అయోధ్య నగర్ లో, అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లతో ఇబ్బంది పడుతున్నామని, రోడ్డు నెంబర్ 1,2,3,4,5,6, 11, 12 ,13 లో సిసి రోడ్లు వేయించమని, రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం. ప్రతాప్ ని కోరిన అయోధ్యనగర్ బస్తివాసులు. గతంలో మీరు వేయించిన యు.జి.డి. లైన్లు, సీసీ రోడ్లే, దాని తర్వాత ఎటువంటి అభివృద్ధి పనులు జరగలేదన్నారు బస్తీ వాసులు. ఈ సందర్భంగా ప్రతాప్ వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి, ప్రజా సౌకర్యార్థం పెండింగ్లో ఉన్న సిసి రోడ్లను పూర్తి చేయిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాధ రమేష్ ,అచ్చిబాబు, శరభయ్య, లక్ష్మణ్, శివ గౌడ్, రాజు, బిక్షపతి, రాజేష్, యాదమ్మ, నీలమ్మ, లక్ష్మి ,భాగ్యమ్మ ,సుల్తానా బేగం తదితరులు పాల్గొన్నారు.



## విగ్రహాల ఏర్పాటుకు స్థలం కేటాయించాలని సర్పంచ్‌కి వినతి

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాల ఏర్పాటు చేసేందుకు స్థల సేకరణకై బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ సికిలమెట్ల శ్రీహరికి స్థానిక ఎంపీటీసీ బచ్చనగోని గాలయ్య కి వినతిపత్రాన్ని అందజేసి.ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాదీపం జ్యోతిరావు పూలే అని నవభారత నిర్మాణం నాంది పలికిన నాయకుడు అని అన్నారు.అలాంటి నాయకుని విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు.అదేవిధంగా స్థానిక సర్పంచ్ సానుకూలంగా స్పందించి స్థలాన్ని చూసి కేటాయిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం మండల అధ్యక్షులు కొప్పు రామకృష్ణ,దూసరి వెంకటేష్,రాపర్తి కరుణాకర్, గంగపురం సాయి,గిరి,కొండ నవీన్,శివ,సంజయ్ తదితరులు పాల్గొన్నారు



## పిడుగుపాటుకు ఇద్దరు మహిళలు మృతి

### పరామర్శించి ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 28 : వెల్దండ మండలం బొల్లంపల్లి గ్రామ పరిధిలోని ఈదమ్మ బండ తండాలో పిడుగుపాటుకు గురై రుక్మిణి నానుకు ఇద్దరు మహిళలు అక్కడికక్కడే పరమపదించారు మిగత ముగ్గురు కళ,రుప్ల,వర్ష కల్వకుర్తి ప్రభుత్వ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ పంపించాలని చెప్పారు మరణించిన వారి మృతి పట్ల తీవ్ర దిగ్బంధం వ్యక్తం చేసి బాధిత కుటుంబ సభ్యులకు 10,000/-రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఎమ్మెల్యే తో పాటు వెల్దండ కల్వకుర్తి మున్సిపల్ మండల ప్రజా ప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు ఉన్నారు

## తాటికుంట మైసమ్మ దేవాలయ నిర్మాణానికి ఉప్పల వెంకటేష్ చేయూత



వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 28 : రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం పూర్వపు వెంకట్రావుపేట గ్రామపంచాయతీ పరిధిలోని నూతన గ్రామపంచాయతీ గడ్డమీద తండా గ్రామపంచాయతీ ఆర్లకుంట తాండ సమీపంలో బాణావత్ రాములు నాయక్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న తాటికుంట మైసమ్మ దేవాలయ నిర్మాణానికి తలకొండపల్లి జెడ్పిటిసి, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఉప్పల వెంకటేష్ సహకారంతో బుధవారం దేవాలయ స్లాబ్ నిర్మాణ పనులు చేపట్టడం జరిగింది. గిరిజనుల ఆత్మ అభిమానాలను గౌరవిస్తూ తాము కొలిచే తాటికుంట మైసమ్మ దేవాలయ నిర్మాణానికి కావలసిన సిమెంటు, ఇసుక, కంకర, స్టీల్, అందజేసిన తలకొండపల్లి జడ్పిటిసి, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఎస్ వి కన్స్ట్రక్షన్ అధినేత, ఉప్పల వెంకటేష్ కు ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ రాములు నాయక్ కృతజ్ఞతలు తెలియజేశారు.



## దుర్గామాత పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 28 : కడ్తాల్ మండలం రేఖ్య తాండలో సెవలాల్ మహారాజ్ స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఈ కార్యక్రమంలో సర్పంచ్ హరిచంద్ నాయక్ తాండా వాస్తవ్యులు పాల్గొన్నారు



## శ్రీలత దేవి అవతారంలో భక్తులకు దర్శనం

### పూజలు నిర్వహించిన ఆలయ సంఘం

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 28 : రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శ్రీ లలిత దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు.అనంతరం హెూమం,అభిషేకం,నిత్య పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమములో ఆలయ ఫౌండర్ బిక్కుమండ్ల యాదయ్య, పాండయ్య,ఆలయ అధ్యక్షుడు వీరబొమ్మ రామ్మోహన్,ప్రధాన కార్యదర్శి బిక్కుమండ్ల నర్సింహా,బిక్కుమండ్ల శ్రీనివాస్,గోపాల్,విష్ణు,మల్లేష్,కృష్ణ,రాజలింగం,అద్దం లక్ష్మయ్య, రాగిద్ది లక్ష్మి నారాయణ, విజయ్, గోపాల్, శ్యామసుందర్, అనుదీప్, రవి, ఆనంద్,సురేష్,మండెం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




## బతుకమ్మ ఉత్సవాలకు మేయర్ గద్వాల విజయలక్ష్మి డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత కు ఆహ్వానించిన తెలంగాణ రాష్ట్ర సగర మహిళా సంఘం

యాదాద్రి వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్ర సగర మహిళా సంఘం ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ బతుకమ్మ ఘాట్ లో జరగబోయే బతుకమ్మ ఉత్సవాలకు హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి గార్లని రాష్ట్ర సగర మహిళా సంఘం కోశాధికారి తంగేడి పల్లి పల్లవి ఆహ్వానించడం జరిగింది ఈ కార్యక్రమంలో సగర సంగం రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ సాగర్ బిసి సంక్షేమ సంఘం మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ మనీ మంజరి మహిళ సభ్యులు. సరిత చంద్రకళ అలివేలమ్మ చిలుక జ్యోతి హైదరాబాద్ సాగర సంగం అధ్యక్షులు ఎడల రవి సాగర్ ఎర్రం శెట్టి సీతారాం పాల్గొన్నారు

# దళిత బంధుతో దళితుల జీవితాల్లో నూతన వెలుగులు

**దళితులు ఆర్థికాభివృద్ధి సాధించి సమాజంలో ఉన్నతులుగా ఎదగాలి ::**

**సామాజిక, ఆర్థిక రంగాల్లో దళితుల ఆత్మగౌరవాన్ని అత్యున్నతంగా నిలిపేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి ::: దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్**



పీఏ పల్లి సెప్టెంబర్ 28 వార్త మిర్రర్ : గత ప్రభుత్వాల హయాంలో అణిచివేయబడ్డ దళితుల జీవితాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన వెలుగులు నింపుతుందని దేవరకొండ శాసన సభ్యులు,టిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.బుధవారం పిఏపల్లి మండల కేంద్రంలో రోళ్లకలు, పెద్దగుమ్మడం గ్రామాలకు చెందిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన దళిత బందు లబ్ధిదారులకు ట్రాక్టర్లు,కార్లను ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఏమైతే కోరుకున్నారో అవన్నీ ముఖ్యమంత్రి కెసిఆర్ సాకారం చేస్తున్నారని అన్నారు.నేడు దళిత బంధు పథకంతో దళితులు ఆర్థికాభివృద్ధి సాధించి తద్వారా సమాజంలో ఉన్నతులుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.టీఆర్ఎస్తోనే దళితుల అభ్యున్నతి సాధ్యమని అని ఆయన అన్నారు. దళితుల జీవితాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో తెలంగాణ దళిత బంధు పథకం అమలు చేయడం జరిగింది అని ఆయన అన్నారు.దళితుల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు.గతంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని,దళిత బంధు పథకంలో దళితులను ఎంపిక చేసి ఒక్కో లబ్ధిదారుడి బ్యాంకు ఖాతాల్లో మధ్యవర్తులు, ఇతర ప్రజాప్రతినిధుల ప్రమేయం లేకుండా నేరుగా రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సాయాన్ని నేరుగా జమచేస్తున్నారని పేర్కొన్నారు.75 ఏండ్ల స్వతంత్ర భారతావనిలో దళిత వాడలు ఇంకా అలాగే ఉన్నాయని, అయితే వారి జీవితాల్లో పెద్దగా మార్పు రాలేదన్నారు. కానీ తెలంగాణ ప్రభుత్వం బడుగుబలహీన వర్గాల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తున్నదని చెప్పారు. డా.బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధన కోసం ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు కృషి చేస్తున్నారని తెలిపారు.సామాజిక,ఆర్థిక రంగాల్లో దళితుల ఆత్మగౌరవాన్ని అత్యున్నతంగా నిలిపేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుంది అని ఆయన అన్నారు.తరతరాలుగా సామాజిక,ఆర్థిక వివక్షకు గురవుతున్న దళిత సమాజాభివృద్ధికి పాటుపడుతున్న ప్రభుత్వం అని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సిరందాసు లక్ష్మమ్మకృష్ణయ్య,పిఏసిఎస్ చైర్మన్ వెలుగురి వల్లపురెడ్డి,రైతు బంధు అధ్యక్షుడు సిరందాసు కృష్ణయ్య,మండల వైస్ ఎంపీపీ అర్వపల్లి సరిత-నర్సింహ్మా, స్థానిక సర్పంచి గొర్ల సైదమ్మ శ్రీనివాస్,పిఏసిఎస్ వైస్ చైర్మన్ సిరసనవడా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# భగత్‌సింగ్ పోరాట స్ఫూర్తిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి

**షాహిద్ భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి**

**ఏఐఎస్ఎఫ్ మాజీనాయకులు,ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి**



దేవరకొండ సెప్టెంబర్ 28 వార్త మిర్రర్ : ఏఐఎస్ఎఫ్ దేవరకొండ డివిజన్ సమితి ఆధ్వర్యంలో బుధవారం నాడు దేవరకొండ స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన షాహిద్ భగత్ సింగ్ 115 వ జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన,చిత్రలేఖనం ,ఉపన్యాస, పాటల పోటీల బహుమతుల ప్రధానోత్సవం. జయంతి సభకు ముఖ్య అతిథులుగా వచ్చిన దేవరకొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి సిరందాసు లక్ష్మమ్మ కృష్ణయ్య, ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి,కళాశాల ప్రిన్సిపాల్ గంగాలం సునీత,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు ముందుగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలల వేసి నివాళులర్పించి అనంతరం జయంతి సభలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి, మాజీ ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ నాయకులు పల్లా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ... స్వతంత్ర సమరయోధుడు షాహిద్ భగత్ సింగ్ విద్యార్థి దశలోనే దేశం కోసం స్వతంత్ర ఉద్యమంలో ఎన్నో పోరాటాలు చేసి బ్రిటిష్ ప్రభుత్వాన్నికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని నిర్వహించి పోరాటాలు చేసి అమరుడైన వ్యక్తి భగత్ సింగ్ అని తెలుపుతూ అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్) భగత్ సింగ్ ని ఆదర్శంగా తీసుకొని విద్యారంగ సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతుందని విద్యార్థులు భగత్ సింగ్ని ఆదర్శంగా తీసుకోని రాజీలేని పోరాటాలకు విద్యార్థులు సిద్ధంగా ఉండాలని భగత్ సింగ్ కలలు కన్న నిజమైన స్వాతంత్రం పొందాలంటే నేటి యువత మతోన్మాదానికి వ్యతిరేకంగా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటం నిర్వహించాలని అన్నారు.ప్రగతిశీల అభ్యుదయ భావాలకు వ్యతిరేకమైనటువంటి పరిపాల నిర్వహిస్తున్న పాఠ్యాంశాల్లో మతోన్మాదాన్ని మూఢత్వాన్ని పెంచే విధంగా విద్యా విధానాన్ని కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తుందని బిజెపి అధికారంలో ఉన్న కర్ణాటక రాష్ట్రంలో దేశ స్వాతంత్రం కోసం తన ప్రాణాలను లెక్కచేయకుండా ఉరికంభం ముద్దాడిన భగత్ సింగ్ జీవిత విశేషాలను కర్ణాటక ప్రభుత్వం పాఠ్యంశం మంచి తొలగించి -మూఢవిశ్వాసాలు పెంచే విధంగా ప్రయత్నిస్తున్నారని వారు విమర్శించారు..ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు మాట్లాడుతూ..కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించే విద్యా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని అదేవిధంగా వచ్చే ఏడాది నుంచి భగత్ సింగ్ జయంతిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని అలాగే నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని దీనికోసం భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయ్మెంట్ చట్టాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని 23 ఏళ్ల వయసులోనే దేశం కోసం ప్రాణాలర్పించిన మహానుభావుడు కి భారతరత్న ప్రకటించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.అనంతరం వివిధ పోటీలలో పాల్గొన్న విద్యార్థినిలకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఏఐఎస్ఎఫ్ దేవరకొండ మండల అధ్యక్షుడు నల్లగాసు సైదులు అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్విటి,ఏఐఎస్ఎఫ్ డివిజన్ ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి అర్జున్ మండల కార్యదర్శి పెనివెల్లి పి.జగన్, నాయకులు వట్టెపు శివ,గణేష్,అజయ్,రాము,శ్రీవల్లి,నందిని, జ్యోతి, పూజ, జీవిత,పావని,మౌనిక,శివాని, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు...

# బతుకమ్మ చీరలా పంపిణీ

**మహిళలల జీవితాల్లో చిరునవ్వు.. కొత్త ఆసరా పెన్షన్లు పంపిణీ : గండ్ర**




రేగొండ : వార్త మిర్రర్తెలంగాణ రాష్ట్రంలో పెద్ద పండుగ బతుకమ్మ పండుగ బతుకమ్మ కానుకగా చీరెలను పంచుతూ మహిళల మోకాల్లో చిరునవ్వు తెప్పిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ గౌరవ%శీ% దక్కుతుందని తెలిపిన ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణ రెడ్డి బుధవారం రోజున రేగొండ మండలంలోని రాయపల్లి, దమ్మన్న పేట, దామరంచా పల్లి, చిన్నకోడేపాక, విజ్జయ్యపల్లి మరియు రాజక్కపల్లి గ్రామల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆసరా పెన్షన్స్ మరియు బతుకమ్మ చీరెలా పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ఈసందర్భంగా గండ్ర మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ దేశంలోనే అగ్రగామిగా నిలుస్తోంది అని అదే పతంలో భూపాల పల్లి జిల్లను కూడా అనేక రంగాల్లో దినదిన అభివృద్ధి చెందుతుందని ఆన్నారు, జిల్లాలో మెడికల్ కాలేజ్ ప్రవేశ పెట్టి పేద ప్రజలకు అన్ని హంగులతో వైద్యాన్ని అందిస్తున్నట్టు తెలిపారు రానున్న రోజుల్లో భూపాల పల్లి జిల్లను అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో రాయపల్లి సర్పంచ్ దాసరి నారాయణ రెడ్డి ఎంపీటీసీ సుస్మా స్వరాజ్ దమ్మన్న పేట సర్పంచ్ నడిపెల్లి శ్రీనివాస్ రావు ఎంపీటీసీ ఐలి శ్రీధర్ గౌడ్ దామరంచపల్లి సర్పంచ్ జూపాక నీలా నీలంబరం. ఎంపీటీసీ బొట్ల కవిత సామ్రాట్ చిన్న కోడెపాక సర్పంచ్ గుండు బుచ్చమ్మ, సదానందం.ఎంపీటీసీ జూపాక రమేష్ .రాజక్క పల్లి సర్పంచ్ భాగ్య- అశోక్ ..ఎంపీపీ పున్నం లక్ష్మి రవి పి ఏ సి ఎస్ చైర్మెన్ నడిపెల్లి విజ్ఞాన్ రావు తెరాస మండల అధ్యక్షులు అంకం రాజేందర్ రైతు బంద్ జిల్లా కోర్డినేటర్ హింగే మహేందర్ జిల్లా నాయకులు మోడెం ఉమేష్ గౌడ్ మైస భిక్షపతి పబ్బా శ్రీనివాస్ మాదాడి కరుణాకర్ రెడ్డి, ప్రశాంత్ కోటంచ డైరెక్టర్ వైనాల నరేష్, కోలేపాక రాజు, జూపాక కిరణ్, వివిధ గ్రామపంచాయతీ కార్యదర్శులు, నల్లాల సురేందర్, మహిళలు, గ్రామస్తులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ చెరువులో చేప పిల్లలను వదిలిన శంభీపూర్ కృష్ణ



వార్త మిర్రర్ సెప్టెంబర్ 28 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం : దుందిగల్ మున్సిపల్ పరిధి దుందిగల్ గ్రామంలోని పెద్ద చెరువు, చిన్న చెరువులలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, ముదిరాజ్ సంఘం నేతలతో కలిసి శంభీపూర్ క్రిష్ణ ఈరోజు చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా మన రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం పని చేస్తుందన్నారు. ఇతర రాష్ట్రాలకు మన ప్రభుత్వం ఆదర్శముగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ నాగరాజు యాదవ్, వైస్ చైర్మన్ పద్మారావు, కమిషనర్ భోగేశ్వర్, కౌన్సిలర్లు కౌన్సిలరర్లు అమరం గోపాల్ రెడ్డి, జక్కుల విజయ కృష్ణ యాదవ్, జక్కుల శ్రీనివాస్ యాదవ్, డి ఆనంద్ కుమార్, మత్స్యకార శాఖ డైరెక్టర్ పిట్ల లక్ష్మణ్, మాజీ ఎంపీపీ చినంగి వెంకటేశం ముదిరాజ్, మత్స్యకార శాఖ డైరెక్టర్ పిట్ల లక్ష్మణ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నల్తూరు కృష్ణ, పీఏసీఎస్ డైరెక్టర్ కొత్తపేట శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కావలి గణేష్, మాజీ ఎంపీటీసీ బండారి మహేష్, మున్సిపల్ తెరాస యూత్ అధ్యక్షులు మైసిగారి శ్రీకాంత్, ఆకుల భాస్కర్, విష్ణు యాదవ్, పిట్ల శ్రీశైలం, స్థానికులు, తెరాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కరపత్రాన్ని ఆవిష్కరించిన కాంగ్రెస్ నాయకులు



సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : మండలం కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయం లో మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా ఎన్నికల కరపత్రాన్ని ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ ఈ దేశానికి చేసిన సేవలను పొందుపార్చిన కరపత్రం ప్రతి ఓటరుకు అందించి కాంగ్రెస్ పార్టీ ఈ దేశానికి చేసిన సైంటిఫిక్ డెవలప్మెంట్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, నీటి పారుదల ప్రాజెక్ట్స్, భూసంస్కరణలు ఇందిరామ్మా ఇండ్లు, పేద ప్రజలకు కూడు, గూడు కల్పించి న ఘనత కాంగ్రెస్ పార్టీ దెనని,వైద్య రంగంలో 108,104 సేవలు మర్చిపోలేవని అన్నారు.నేటి బీజేపీ, తెరాస ధరలు పెంచి పేద ప్రజల రక్తం పీల్చి కార్పొరేట్ సంస్థ లకు బడా కాంట్రాక్టు లకు ప్రజా ధనం దోచి పెడుతున్నారని పార్టీ లు బీజేపీ, తెరాస పార్టీ లకు మునుగోడు నియోజకవర్గం ప్రజలు తగిన బుద్ది చెప్పాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండలం ఇంచార్జి గండ్ర సత్యనారాయణ రావు,మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందికంటి శ్రీధర్, కూకట్ పల్లి ఇంచార్జి గొట్టి ముక్కల వెంగలరావు, శ్రీనివాస్ గౌడ్, ఓబీసీ సెల్ కన్వీనర్ వంశీ ముదిరాజ్, మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాసామళ్ళ యాదయ్య,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,ఏపూరి సతీష్,రాచకొండ రమేష్, చిలివేరు కృష్ణ,రత్తుపల్లి యాదయ్య,చిలివేరు నర్సింహా, మైలారం రాములు, చిలివేరు శంకర్, మెంగ సైదులు,ఎండి వాజీద్,పులాగోని నర్సింహా, పల్లె మారయ్య,కిష్టం గోపాల్, కట్ట రాములు, బద్దుల పెంటయ్య, జక్కలి శ్రీశైలం, దుర్గం వెంకటేష్ ఏపూరి శివయ్య,ఎండి.మూసాఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సంక్షేమం కోసం పాటుపడుతున్న కేసీఆర్ సర్కారు

**బతుకమ్మ చీరల పంపిణీతో నేతన్నల జీవితాల్లో వెలుగులు**

**18 సంవత్సరాలు నిండిన ఆడబిడ్డలందరికీ తెలంగాణ ప్రభుత్వం**

**బతుకమ్మ కానుకగా :: దేవరకొండ శాసన సభ్యులురవీంద్ర కుమార్**



పీ ఏ పల్లి సెప్టెంబర్ 28 వార్త మిర్రర్ : మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఆడబిడ్డలకు దసరా కానుకగా సర్కారు సారె అందజేస్తోందని దేవరకొండ శాసన సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు. బుధవారం పిఏపల్లి మండల కేంద్రంలో బతుకమ్మ చీరలను ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... మహిళల సంక్షేమం కోసం కేసీఆర్ సర్కారు పాటుపడుతోందన్నారు. బతుకమ్మ చీరల పంపిణీతో నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. 18 సంవత్సరాలు నిండిన ఆడబిడ్డలందరికీ తెలంగాణ ప్రభుత్వం బతుకమ్మ కానుకగా బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది 5.81 కోట్ల బతుకమ్మ చీరలను పంపిణీ చేసిందన్నారు. ఈ మేరకు 339.73 కోట్లు ఖర్చు చేసిందన్నారు. 24 డిజైన్లలో 10 రంగులు, 240 రకాల త్రెడ్ బోర్డర్లలో నేత కార్మికుల ద్వారా బతుకమ్మ చీరలను ప్రభుత్వం పంపిణీ చేస్తోందన్నారు. చేనేత కార్మికులకు చేయూత...ఆడబిడ్డలకు చిరుకానుక అందజేయాలనే లక్ష్యంతో 2017 నుంచి బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎవరు అడగకముందే ప్రజలకు కావాల్సిన సంక్షేమాన్ని గుర్తించి అందిస్తున్నారన్నారు. ఆడపడుచులకు ప్రత్యేక పండుగ అని వారికి పుట్టింటి వారి కట్నంగా చీరను అందించాలనే ఉద్దేశంతో బతుకమ్మ చీరలను పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. బతుకమ్మ పండుగ కాకుండా రంజాన్, క్రిస్మస్ పండుగలకు కూడా ఆ ఆడపడుచులకు చీరలను అందించడం జరుగుతుందన్నారు. కులమతాలకు అతీతంగా ముఖ్యమంత్రి సంక్షేమ అందిస్తున్నారని తెలిపారు,ఆడపిల్లల పెళ్లిళ్లకు కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ పథకాల కింద ? 1,00,116/- రూపాయలను అందిస్తున్నారన్నారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీలతో పాటు పుట్టిన పిల్లలకు పౌష్టికాహారం అందిస్తూ కేసీఆర్ కిట్టును అందజేస్తున్నారని తెలిపారు. ఆడపిల్ల పుడితే రూ 13 వేలు బాబు పుడితే రూ 12000 వేలు అందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. ప్రసూతి అయిన తర్వాత ప్రభుత్వ వాహనంలోనే తల్లి పిల్లలను ఇంటికి చేరవేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సిరందాసు లక్ష్మమ్మకృష్ణయ్య,పీఏసీఏస్ చైర్మన్ వెలుగురి వల్లపురెడ్డి,రైతు బంధు అధ్యక్షుడు సిరందాసు కృష్ణయ్య,మండల వైస్ ఎంపీపీ అర్వపల్లి సరిత- నర్సింహ్మా, స్థానిక సర్పంచి గొర్ల సైదమ్మ శ్రీనివాస్, పీఏసీఏస్ వైస్ చైర్మన్ సిరసనవడా శ్రీను,ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బస్సీలాల్, తదితరులు పాల్గొన్నారు.



## పరామర్శించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్‌రెడ్డి

**పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన ఐక్యత ఫౌండేషన్**

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 28 కల్వకుర్తి : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కల్వకుర్తి మండలం లోని బెకార గ్రామ సర్పంచ్ పార్వతమ్మ ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఐక్యత ఫౌండేషన్ కార్యకర్తల ద్వారా మృతి చెందిన కుటుంబ సభ్యులను పరామర్శించి10.000 రూపాయలు ఆర్థిక సాయం అందించిన ఈ కార్యక్రమంలో బాల్ రెడ్డి. మల్లేష్. జగన్. చంద్రశేఖర్. అధ్యక్షుడు గన్నోజు సత్యం. తదితరులు పాల్గొన్నారు



## బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్,ఎంపిటిసి

దేవరకొండ సెప్టెంబర్ 28 వార్త మిర్రర్ : దేవరకొండ మండలం మడమడక గ్రామంలో బుధవారం నాడు రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ సందర్భంగా అందిస్తున్న బతుకమ్మ చీరలను మైనంపల్లి ఎంపీటీసీ కొర్ర గౌతమి-రాంసింగ్ నాయక్,స్థానిక సర్పంచ్ కావటి ఆంజనేయులు యాదవ్ పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో శాఖ వెల్లి మడమడక గ్రామానికి చెందిన మహిళలు,ఉప సర్పంచ్ తిరుపతయ్య యాదవ్ పంచాయతీ కార్యదర్శి విజయ్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు...



## దాతృత్వం చాటిన పాల్వాయి స్రవంతి

చౌటుప్పల్, వార్త మిర్రర్: చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీలో భాగంగా మునుగోడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి పాల్గొని ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న దాసరి యాదయ్యకు 10 వేల రూపాయలు, రాచకొండ లలితకు 10 వేల రూపాయలు, దాసరి కృష్ణయ్యకు 10 వేల రూపాయలు, పాల్వాయి స్రవంతి ఆర్థిక సహాయం అందించి దాతృత్వం చాటారు.



## తలకొండపల్లి మండల కేంద్రంలో బతుకమ్మ చీరల పంపిణీ చేసిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 28 : రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రములోని దేవకి గార్డెన్ లో మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన లబ్ధిదారులకు బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఇ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పాల్గొన్నారు అనంతరం మహిళ సంఘం అధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలో పాల్గొని మహిళ సోదరీమణులతో కలిసి బతుకమ్మ ఆడిన కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గారు ఈ కార్యక్రమంలో టీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సీల్. సి శ్రీనివాస్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి, తరకొండపల్లి మండల్ రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు పద్మ నరసింహ,జడ్పీ కో ఆప్షన్ నెంబర్ రెహమాన్, ఎంపీటీసీ సుధాకర్ రెడ్డి, ఏ మ్ సి డైరెక్టర్ శేఖర్,వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీడీవో రాఘవులు, ఎమ్మార్వో కృష్ణయ్య, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నేతన్నల ఆత్మీయ పలకరింపు

చౌటుప్పల్ వార్త మిర్రర్: మునుగోడు నియోజకవర్గం లోని చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామంలోని నేతన్నల ఆత్మీయా పలకరింపు, గడప గడప కు "0" జీఎస్టీ ఏర్పాటు చేయాలనీ తెరాస పార్టీ చేనేత నాయకులు, పద్మశాలి కుటుంబ సభ్యుల ఆత్మీయా పలకరింపు, ఈ కార్యక్రమంలో బొల్ల శివశంకర్ అఖిల భారత పద్మశాలి రాజకీయా విభాగం అధ్యక్షులు, తెరాస రాష్ట్ర నాయకులు,మాచర్ల కృష్ణ,గడ్డం జయశంకర్, గుర్రం వెంకటేశం, పొట్టబత్తిని హరే రామ్, బోనగిరి గిరీష్ దోర్నాల గజేందర్,బడుగు వెంకటేష్,పిల్లమర్రి సాయి,వీడేం సాయి కిషోర్, సింగెమ్ కృష్ణ, సురేపల్లి ప్రశాంత్, గార్ధసు రాఘవేద్ర, ఏలే మురళి తదితరులు పాల్గొన్నారు.

## సర్కారు సారె..ఆడబిడ్డలు మురిసె



వార్త మీర్రర్ కోరుట్ల, సెప్టెంబర్ 28 : జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలంలో బతుకమ్మ చీరలు పంపిణి చేసిన అనంతరం మహిళలతో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న జగిత్యాల జెడ్పీ చైర్ పర్సన్ శ్రీమతి దావ వసంత సురేష్. జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ దసరా,బతుకమ్మ పండుగల సందర్భంగా మహిళలకు అన్నగా,పెద్ద కొడుకుగా సీఎం కేసిఆర్ పంపిస్తున్న పుట్టింటి కానుక బతుకమ్మ చీర అని జెడ్పీ చైర్ పర్సన్ అన్నారు.. ప్రతి ఆడబిడ్డ మొహంలో చిరునవ్వును చూడాలన్నదే ముఖ్యమంత్రి కేసిఆర్ గారి ఆకాంక్ష అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి, జడ్పీటీసీ నాగం భూమయ్య, ఎంపీపీ జవ్వాజి రేవతి గణేష్,మార్కెట్ కమిటి చైర్మన్ వర్దినేని నాగేశ్వర్ రావు,వైస్ ఎంపీపీ గండ్ర కిరణ్ రావు,సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు మిట్ట పెల్లి గంగ రెడ్డి, సర్పంచులు, ఎంపిటీసీలు, ఆధికారులు, ఎంపీడీఓ నవీన్ పాల్గొన్నారు.

## నూతన దంపతులు ఉరివేసుకొని ఆత్మహత్య



పీ.ఏ పల్లి సెప్టెంబర్ 28 వార్త మిర్రర్ : వివాహమై సరిగ్గా ఆరు నెలలు గడవకముందే, వందేళ్ళ దాంపత్య జీవితం కనుమరుగైంది. కాళ్ల పారాణి ఆరకముందే నూతన నవ దంపతులు బలవన్మరణం. పడమటి తండా గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. వివరాలలోకి వెళితే పడమటి తండా గ్రామానికి చెందిన రమవత్ లక్ష్మణ్ (20)కు నేరడుగొమ్ము మండలం కొత్తపల్లిగ్రామ పంచాయతీ మేఘవత్ తండాకు చెందిన నిఖిత (18)కు గత ఆరు నెలల క్రితం వివాహం జరిగింది. సొంతంగా కిరాణం షాప్ పెట్టుకుని జీవితం ఆనందంగా సాఫీగా సాగిపోతున్న వారి సంసార జీవితంలో ఏమైందో తెలియదు కానీ మంగళవారం రాత్రి ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటి రేకుల పైపుకు చీరతో ఉరి వేసుకుని నిఖిత ఆత్మహత్య చేసుకుంది. భర్త తన సొంత షాప్ నందు కిరాణం కొరకు మల్లేపల్లి వెళ్లి తిరిగి వచ్చే సమయానికి తన భార్య ఉరి వేసుకుని చనిపోవడం చూసి, ఏం చేయాలో తోచక వెంటనే చీరను లాగి అదే చీరతో లక్ష్మణ్ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. నవ దంపతులు ఒకేసారి భార్యాభర్తలు చనిపోవడంతో పడమటి తండా గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతదేహాలను పోస్ట్ మార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు గుడిపల్లి ఎస్ఐ వీరబాబు తెలిపారు.

## ఎమ్మెల్యేకు ఎస్సీ కమిటీ హాల్ నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేసిన చంద్రధన గ్రామస్తులు



వార్తమిర్రర్ సెప్టెంబర్ 28 : ఈరోజు కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండల్ చంద్రధన గ్రామ టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గారికి ఎస్సీ కమిటీ హాల్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయమని అడగడం జరిగింది దీనికి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గారు సానుకూలంగా స్పందిస్తూ గతంలో కూడా చంద్రధన ఎస్సీ కమిటీ నేనే నిర్మించానని మళ్లీ ఎస్సీ కమిటీలకు పూర్వ వైభవం తీసుకొస్తానని మీరు ఆశించిన విధంగా అన్ని విధాలుగా సహకరిస్తాను అన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్ గారు ఆమనగల్ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి గారు రైతు సమన్ అధ్యక్షుడు పద్మ నరసింహ గారు జిల్లా కో ఆప్షన్ ముజఫర్ రెహమాన్ గారు ఎంపీటీసీ సుధాకర్ రెడ్డి గారు టిఆర్ఎస్ నాయకులు కటికల శేఖర్ యాదవ్ గారు మూసిలి రాఘవేందర్ ఎస్ రాజు బి మధు ఎస్ మల్లేష్ పోశయ్య సొల్లు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## రిటైర్డ్ ఉద్యోగుల ఆధ్వర్యంలో షహీద్ భగత్ సింగ్ జయంతి వేడుకలు



దేవరకొండ సెప్టెంబర్ 28 వార్త మిర్రర్ : స్థానిక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘము దేవరకొండ సేవాసదనంలో ఈ రోజు భారత స్వాతంత్ర్య విప్లవ సమరయోదు షహీద్ భగత్ సింగ్ 115వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల అలంకరణ,జ్యోతి ప్రజ్వాలాన అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి తాడిశెట్టి నరసింహ, అంకం చంద్రమౌళి, పంగునూరు లింగయ్య చేసి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ భగత్ సింగ్ 13వ ఏటనే భారత దేశ స్వతంత్రం కొరకు ఉద్యమంలో పాలుగోన్నాడు. బ్రిటిష్ వారిని భయపెట్టి మాత్రమే స్వతంత్రం సాధించగలము అని నమ్మి విప్లవ మార్గములో కొనసాగి బ్రిటిష్ అసెంబ్లీ నందు బాంబుదాడి చేసినాడు. ఢిల్లీలో ఎర్రకాగితలు విసిరి ప్రజలను చైతన్య పరచిన విప్లవ వీరుడు. 23 సంవత్సరాల వయస్సులో ఊరిశిక్ష విధించబడిన బయపడవుందా ఊరితాడును ముద్దాడిన విప్లవ నాయకుడు భగత్ సింగ్ అన్నారు. కార్యక్రమంలో కార్యవర్గం,సభ్యులు అధిక సంఖ్యలో హాజరయ్యారు..

## శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు..



పరకాల: వార్త మిర్రర్ : పట్టణంలోని సుప్రసిద్ధ క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ కుంకుమేశ్వర దేవస్థానము నందు కోమళ్లపల్లి సంపత్ కుమార్ శర్మ శైవాంగమ పండితులు ఆచార్యత్వమున శ్రీ శుభకృత నామ సంవత్సర అశ్వ యుజ శుద్ధ ప్రతివత్ అశ్వయుజ శుద్ధ ఏకాదశి శ్రీదేవి శివన్నావరాత్రి మహోత్సవములు దేవీ నామ సంకీర్తనలతో విశేష సాంస్కృతిక కార్యకలాపాలతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండి శ్రీధర్, ఏకు రఘుపతి, ఎర్రం రాజు, పోచు సుజాత రాజు, రావలకొలను ప్రసాద్, కందుకూరి శ్రీధర్, ఈవో కె వెంకటయ్య, ఆలయ అర్చకులు కోమళ్ల పల్లి నాగ భూషణ శర్మ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## దుర్గామాతను దర్శించుకున్న జడ్పిటిసి అనురాధ పత్య నాయక్ సర్పంచ్ గోదాదేవి ఎగిరిశెట్టి సత్యం

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 28 : రంగారెడ్డి జిల్లా అమనగల్ మండలం లోని కోనాపూర్ గ్రామం లో దుర్గ మాత పూజ కార్యక్రమం లో పాల్గొన్న జెడ్పిటిసి నేనావత్ అనురాధపత్య నాయక్ సర్పంచ్ మాలమ్మా యాదయ్యా సర్పంచ్ గోదాదేవి ఎగిరిశెట్టి సత్యం ఎంపిటిసి సరిత పంతునాయక్ ధోనదుల కుమార్ సోమ్లా నాయక్ దంపతులు గ్రామస్థులు పాల్గొన్నారు




## సూర్య తండాలో అంగన్వాడి ఆధ్వర్యంలో పోషణ మాసం

దేవరకొండ సెప్టెంబర్ 28 వార్తా మిర్రర్ : దేవరకొండ మండలం సూర్య తండలో బుధవారం నాడు పోషణ మాసంలో భాగంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ ఎన్. నారాయణ, అంగనవాడి సూపర్వైజర్ యన్.రాధ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా సూపర్వైజర్ యన్.రాధా మాట్లాడుతూ పోషక విలువల గురించి వివరించడం జరిగింది. తల్లులందరికీ ప్రతిజ్ఞ చేయించడం పరిశుభ్రత గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి పంచాయతీ కార్యదర్శి శ్రీజ, బ్లాక్ కోఆర్డినేటర్ అంతయ్య, అంగన్వాడీ టీచర్లు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు...

## మునుగోడులో బీజేపీ జెండా ఎగరడం ఖాయం

**బీజేవైఎం జిల్లా నాయకులు రాపర్తి ప్రదీప్ గౌడ్**



సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : మునుగోడులో బిజెపి జెండా ఎగరడం ఖాయమని బీజేవైఎం జిల్లా నాయకులు రాపర్తి ప్రదీప్ గౌడ్ అన్నారు. అనంతరం మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా ఎన్నికల బరిలో బిజెపి అభ్యర్థిగా దిగిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని ఎదిరించే సత్తా ఏ పార్టీకి లేదని. రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేసింది తన సొంత లాభాల కోసం కాదు మునుగోడు ప్రజల అభివృద్ధి కోసం అని అన్నారు. మన నియోజకవర్గ అభివృద్ధి కావాలని రాజనామా చేసి మరొకసారి మునుగోడు నుండి బిజెపి అభ్యర్థిగా నిలబడి మునుగోడు అభివృద్ధి కోసం ఆయన త్యాగం దేశ చరిత్రలో చెప్పుకోలేనిదన్నారు. మునుగోడులో బిజెపిని గెలిపించి మునుగోడు అభివృద్ధికి ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త మునుగోడు నియోజకవర్గం నాయకులు ఆయనకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.



## డాక్టర్ మడికొండ శ్రీనుకి ఘన సన్మానం

**సన్మానించిన ఆర్.ఎం.పి & పిఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్**

పరకాల : వార్త మిర్రర్ : ఇటీవలే కాకతీయ యూనివర్శిటీలో ప్రభుత్వ పాలన శాస్త్ర విభాగంలో డాక్టరేట్ పట్టా పొందిన డాక్టర్. మడికొండ శ్రీను ని పరకాల మండల ఆర్ఎంపి , పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మడికొండ శీను కి శాలువా తో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల అధ్యక్షులు పైడిపాల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి దొమ్మటి బాబురావు, అధ్యక్షులు పోదిల రాజు, సలహాదారుడు ఎండీ.యాకూబ్ పాషా, ఆర్గనైజింగ్ కార్యదర్శి పాషా, సహాయ కార్యదర్శి బండి సదన్ కుమార్, అధికార ప్రతినిధి గడ్డం సర్వేశం తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీక



హుజూర్ నగర్ సెప్టెంబర్ 28 వార్త మిర్రర్ ప్రతినిధి : హుజూర్ నగర్ మండలంలోని శ్రీనివాసపురం గ్రామంలో సర్పంచ్ పత్తిపాటి రమ్య నాగరాజు అధ్యక్షతన జరిగిన బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హుజూర్ నగర్ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ జెడ్ పి టి సి కొప్పుల సైదిరెడ్డి మహిళలకు బతుకమ్మ చీరలు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఆడబిడ్డలు బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకోవాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కోట్ల రూపాయలు వెచ్చించి మహిళలకు ఇష్టమైన అనేక రంగుల్లో బతుకమ్మ చీరలు తయారు చేయించి తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ పండుగ కానుకగా రాష్ట్రవ్యాప్తంగా 18 సంవత్సరాలు నిండి రేషన్ కార్డులో పేరు ఉన్న ప్రతి మహిళకు బతుకమ్మ చీరలు అందిస్తున్నారన్నారు తెలంగాణలో జరుపుకుంటున్న బతుకమ్మ పండుగకు ఎంతో చారిత్రక ప్రాధాన్యత ఉందన్నారు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు దేశానికి తలమానికమన్నారు బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీక అని తెలిపారు హుజూర్ నగర్ నియోజకవర్గంలో శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డి బతుకమ్మ పండుగ కార్యక్రమాల్లో పాల్గొని మహిళల్లో ఉత్సాహాన్ని చైతన్యాన్ని నింపుతున్నారు అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జింకల గురవయ్య జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు చావా వీరభద్రరావు పిఏసిఎస్ చైర్మన్ కట్ట గోపాలరావు వార్డు జింకల వెంకటేశ్వర్లు సభ్యులు శాఖమూరి పాపారావు జింకల పెద్ద నరసయ్య చల్లా సైదులు తుళ్లూరు సైదులు నాగభూషణం టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జింకల శ్రీనివాస్ గ్రామ పంచాయతీ కార్యదర్శి శేఖర్ గుండెబోయిన శ్రీనివాస్ అంగన్వాడి టీచర్లు గ్రామ పంచాయతీ సిబ్బంది లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# బతుకమ్మ సంబరాల వేడుకల్లో ఎమ్మెల్యే సైదిరెడ్డి



హుజూర్ నగర్ సెప్టెంబర్28 వార్త మిర్రర్ ప్రతినిధి : మన జీవితాలలో అంతర్భాగమై ..మన తెలంగాణ సంస్కృతి లో అంతభాగమై పోయింది బతుకమ్మ. బతుకమ్మ పండుగ కి చీరె సారె లు పెట్టి అడబిడ్డల్ని గుర్తుంచుకొని వారి సంతోషాలకి,ఆత్మగౌరవానికి,సమాజంలోని అడబిడ్డలు కు ఆకాశమంత ధైర్యాన్ని ఇచ్చిన ముఖ్య మంత్రి తెలంగాణ అభివృద్ధి ప్రదాత కెసిఆర్. హుజూర్ నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి బుధవారం మఠంపల్లి లో జరుగుతున్న బతుకమ్మ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై బతుకమ్మ సంబరాలలో పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ నేడు తెలంగాణలో ప్రతి గ్రామంలో అత్యంత సంతోషాలతో సంపూర్ణంగా ప్రతిష్టాత్మకంగా బతుకమ్మ వేడుకలను జరుపుకుంటున్నారు అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా బతుకమ్మ వేడుకలను కూడా నిర్వహిస్తుంది తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ ప్రజలందరి జీవితాలలో మమేకమైనటువంటి తెలంగాణ పండుగలను అధికారికంగా నిర్వహిస్తున్న ఘనత కేవలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానిదే అని తెలియజేశారు అదేవిధంగా పండుగలకు ప్రతి పండుగకు ఆడబిడ్డలకు చిరేసారేలను పెడుతూ ఒక అన్నగా ప్రతి ఇంటికి ఒక పెద్ద కొడుకుగా బంగారు తెలంగాణ రథసారధిగా మన ప్రియతమ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టతను జాతీయంగా అంతర్జాతీయంగా దిగంతలకు చేర్చారు అని తెలియజేశారు. అనంతరం మఠంపల్లి మండల కేంద్రంలో ని బతుకమ్మ సంబరాలకు బతుకమ్మ సంబరాలకు బతుకమ్మలను అందంగా ముస్తాబు చేసుకొని తీసుకొచ్చిన ఆడబిడ్డలతో కలిసి బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మన్యం శ్రీనివాస్ రెడ్డి మఠంపల్లి ఎంపీపీ ప్రజాప్రతినిధులు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

## డీ పి ఆర్ ఓ ను సన్మానించిన జిల్లా నాటకసమాజల సమాఖ్య



సూర్యాపేట సెప్టెంబర్ 28 వార్త మిర్రర్ ప్రతినిధి : సూర్యాపేట, కలెక్టరేట్ స్థానిక డి పి ఆర్ ఓ ఆఫీస్ లో సూర్యాపేట జిల్లా నాటక సమాజాల సమాఖ్య అధ్యక్షులు కంబాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇటీవల బదిలీపై సూర్యాపేటకు వచ్చిన డిపిఆర్ఓ రమేష్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కళాకారుల సమస్యలను వారి దృష్టికి తీసుకొని వచ్చారు. జిల్లా నాటక సమాజాల సమాఖ్య జిల్లా కమిటీ తరఫున వారిని శాలువాతో సత్కరించడం, వారితో పాటు షెక్షన్ ఆఫీస్ ఏవీఎస్ శోభన్ బాబును కూడా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూర్యాపేటజిల్లా ప్రధాన కార్యదర్శి గిలక కత్తుల పుల్లయ్య జిల్లా గౌరవ సలహాదారులు పూర్ణ శశికాంత్ ,ఉపాధ్యక్షులు బి వి రామారావు, పేరాల సుధీర్, గుమ్మడిల్లి సైదులు పశ్యా కృష్ణారెడ్డి, కొనతం మల్లేశ్వర్ రెడ్డీ పాల్గొన్నారు



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ఉప్పల లింగస్వామి

సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : మండల కేంద్రానికి చెందిన పాలకూర్ల పెంటమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి క్వింటాల్ బియ్యన్నీ మండల బీజేపీ నాయకులు ఉప్పల లింగస్వామి అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొన్ రెడ్డి నరసింహ,బిజెపి పార్టీ జిల్లా నాయకులు సూరపల్లి శివాజీ,వార్డ్ మెంబర్ వంగరీ రఘు,రాసాల యాదయ్య, చిలువేరు జంగయ్య, గునిగంటి రాజు, భూపని పెద్దలు, తదితరులు పాల్గొన్నారు

## దుండిగల్ గ్రామంలో భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా షాహిద్ భగత్ సింగ్ జయంతి వేడుకలు

### యువత భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకోవాలి: బీజేపీ నాయకులు పీసరి కృష్ణారెడ్డి



వార్త మిర్రర్ సెప్టెంబర్ 28 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం : దుండిగల్ గ్రామంలో భగత్ సింగ్ 115 వ జయంతి ని పురస్కరించుకుని భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో షహీద్ భగత్ సింగ్ జయంతి వేడుకలను నిర్వహించడం జరిగింది.భగత్ సింగ్ యూత్ సభ్యులు, బీజేపీ నాయకులు పీసరి కృష్ణారెడ్డి భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు పీసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ భగత్ సింగ్ భారత దేశానికి స్వాతంత్రం సాధించాలనే పట్టుదలతో కేవలం 24 సంవత్సరాల వయసులోనే దేశం కోసం ప్రాణాలు విడిచిన గొప్ప దేశభక్తుడని కొనియాడారు, నేటి యువత ప్రతి ఒక్కరూ దేశాన్ని ఎలా ప్రేమించాలో తెలుసుకోవాలంటే ప్రతి ఒక్క యువకుడు భగత్ సింగ్ చరిత్ర చదివితే అతనికి దేశం పట్ల ఉన్న దేశభక్తి తెలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ యూత్ కమిటీ సభ్యులు ఆకుల విజయ్,శ్రీకాంత్,అనిల్,భానుగౌడ్ కౌన్సిలర్స్ గోపాల్ రెడ్డి, జక్కుల శ్రీనివాస్,మాజీ సర్పంచ్ కావలి గణేష్ మాజీ ఎంపీపీ వెంకటేశం బీజేపీ నాయకులు పిట్ల లక్ష్మణ్,నర్సింహా గౌడ్,శేఖరాచారి అనిల్ తదితరులు పాల్గొన్నారు



## హాస్పిటల్ భవనం హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల : వార్త మిర్రర్ : హనుమకొండ జిల్లా దామెర క్రాస్ వద్ద నూతనంగా నిర్మించిన ప్రతిమ క్యాన్సర్ హస్పటల్ ప్రారంభోత్సవానికి అక్టోబర్ 1న సీఎం కేసీఆర్ రానుండటంతో అధికారులు, స్థానిక నాయకులు, ప్రతిమ హాస్పిటల్ ప్రతినిధులతో కలిసి క్యాన్సర్ హాస్పటల్ భవనాన్ని, సభాస్థలి,హెలిప్యాడ్ స్థలాన్ని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని కాపాడుకునేంత వరకు పోరాడుతాం

### సీపీఐ రాష్ట్ర నాయకులు బాలమల్లేశ్



వార్త మిర్రర్ సెప్టెంబర్ 28 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం : కుత్బుల్లాపూర్ మండలం గాజులరామరం సర్వే నెంబర్ 342 లో ఉన్న ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా చూడాలని కాపాడాలని ఎర్రజండా ఆధ్వర్యంలో పోరాటం చేస్తే రెవెన్యూ అధికారులు పోలీసుల ద్వారా అరెస్ట్ చెయ్యడం తగదని వెంటనే అరెస్టు చేసిన వారిని విడుదల చేసేలా చర్యలు తీసుకొని,అలాగే భూమి అన్యాక్రాంతం కాకుండా రక్షించాలని లేని పక్షంలో పేద ప్రజలకు పంచాలని సీపీఐ రాష్ట్ర నాయకులు బాలమల్లేశ్ ఎమ్ ఆర్ ఓ కు నేడు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్ ఆర్ ఓ సమాధానమిస్తూ అక్రమ నిర్మాణాలను కూల్చేస్తామని,పేద ప్రజలకు పంచే విషయమై కలెక్టర్ కి చెబుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఉమా మహేష్,మండల సహాయ కార్యదర్శులు దుర్గయ్య, రాము, కార్యవర్గ సభ్యులు నర్సయ్య, కృష్ణ, సదానంద, వెంకటేష్, సహదేవ్ రెడ్డి,పర్వీనా బేగం,శ్రీనివాస్,శేఖర్, రంగా లతో పాటు వందలాది మంది పాల్గొన్నారు. మరియు సీపీఐ మండల నాయకులు హరినాథ్,రాములు, సామెల్,ముసలయ్య లు పాల్గొన్నారు.



## గాంధీ భవన్ లో బతుకమ్మ వేడుకలలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మి

వార్త మిర్రర్ సెప్టెంబర్ 28 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం : తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు అద్వర్యంలో గాంధీ భవన్ లో నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మి మరియు మహిళా కాంగ్రెస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ గాయత్రిదేవిగా దర్శనమిచ్చిన దుర్గామాత

దేవరకొండ సెప్టెంబర్ 28 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణ సమీపంలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో నెలకొల్పిన శ్రీ దుర్గామాత శరన్నవరాత్రుల్లో భాగంగా బుధవారం మూడోరోజు అమ్మవారు గాయత్రీ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు. అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.



## పల్లెల్లో ముస్తాబ్ అవుతున్న సద్దుల బతుకమ్మ ఆట ప్రాంగణాలు

రేగొండ : వార్త మిర్రర్ : తెలంగాణ ఆడబిడ్డల ఆత్మ గౌరవానికి ప్రత్యేకగా నిలిచిన సభ్యుల బతుకమ్మ దగ్గర పడుతున్న వేళ మండలంలోని గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచ్ లు ఆట స్థలాలను సంసిద్ధం చేస్తున్నారు. అందులో భాగంగా మండలంలోని పెద్దపల్లి గ్రామ సర్పంచ్ పసుల ప్రియాంక రత్నాకర్ ఆడపడుచులు ఆటపాటలకు అనువుగా స్థలంలో కలుపు మొక్కలను తొలగించి మొరం పోపించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన అప్పటినుండి తెలంగాణ ఆడపడుచుల ఆత్మ గౌరవం పెంపొందించే విధంగా బతుకమ్మ సంబరాలు జరపడం సంతోషంగా ఉందన్నారు.గ్రామ పంచాయతీలో కొంతమేర నిధుల కొరత ఏర్పడినప్పటికీ బతుకమ్మ సంబరాలను ప్రతిష్టాత్మకంగా చేపట్టడంలో వెనుకంజ వేసేదిలేదన్నారు. ఈ కార్యక్రమంలో కారోబార్ ఏరబాటి రాజు,గ్రామ సభ్యులు పాల్గొన్నారు.



## దళితుల సంక్షేమానికి పెద్ద పీట వేసిన సీఎం కేసీఆర్ ఉట్కురు సైదులు

మునుగోడు.వార్త మిర్రర్ : టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దళితవాడలో దళితుల ఆత్మీయ సమ్మేళనం మరియు వన భోజనాల కార్యక్రమంలో భాగంగా రత్తిపల్లి గ్రామంలో నిర్వహించిన వన భోజన కార్యక్రమములో ఇంఛార్జి ఊట్కురి సైదులు పాల్గొని మాట్లాడారు.దళితుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేశారని , దళితుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుంది అన్నారు.ఈ కార్యక్రమములో తంగెళ్లపల్లి సందీప్ రెడ్డి, బోడ్డుపల్లి శంకర్, జిట్టగొని సైదులు, బోలుగురీ లింగస్వామి,నర్సింహ,చింటు,శ్రీను, శ్రావణ్, లింగస్వామి ,సందీప్,వెంకన్న, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## పంట దిగుబడి లేక రైతు ఆత్మహత్య

దేవరకొండ సెప్టెంబర్ 28 వార్త మిర్రర్ : దేవరకొండ మండలం కాచారం గ్రామానికి చెందిన బజారు అనే రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం జరిగింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం..రూ.5 లక్షల వరకు అప్పు చేసినట్లు తెలిపారు.పంట దిగుబడి సరిగ్గా లేకపోవడంతో తీవ్ర మనోవేదనకు గురై పురుగుల మందు సేవించినట్లు తెలిపారు. దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్య సిబ్బంది తెలిపారు.



## గిరిజనుల సంక్షేమమే ధ్యేయంగా టిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుంది : ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్ర గిరిజన ఆర్థిక సహకార సంస్థ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ కు గిరిజన సంఘాల ఆధ్వర్యంలో బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక ఎస్.వి. ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సన్మాన సభ జరిగింది. అంతకుముందు పట్టణములోని హనుమాన్ పేట ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్దనుండి ఫంక్షన్ హాల్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక స్థానిక శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని రాంచందర్ నాయక్, సతీమణి కల్పన దంపతులను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాంచందర్ నాయక్ సమర్థ నేతగా అభినందించారు. గిరిజన సంక్షేమానికి టిఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని అన్నారు. కెసిఆర్ అన్ని వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని అందులో భాగంగా విభజన జనాభా ప్రాతిపదికన 10 శాతం రిజర్వేషన్ అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ ఆత్మీయ సన్మాన సభలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిట్టిబాబు నాయక్, టిఆర్ఎస్ నాయకులు స్కైలాబ్ నాయక్, దామచర్ల జడ్ పి టి సి లలిత, ఎంపీపీ రవితేజ నాయక్, కుర్ర నేహా నాయక్, శీను నాయక్, బాలాజీ నాయక్, గుడిపాటి సైదులు బాబు, టీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు షోయబ్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038